భక్తిశ్రద్ధలతో దేవీ శరన్నవరాత్రులు


శంకరమఠంలో మహేశ్వరి అలంకరణలో శ్రీశారదా మాత


న్యూరామాలయంలో శ్రీమహాలక్ష్మి అలంకరణలో జ్ఞానసర్వతి దేవి


జైస్వాల్ గార్డెన్‌లో మహాలక్ష్మి అలంకరణలో అమ్మవారు


బతుకమ్మ కుంటలోని ఆలయంలో గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు


మహాలక్ష్మిదేవి అలంకరణలో భువనేశ్వరిదేవి

నల్లకుంట: నల్లకుంట శంకరమఠంలో శ్రీ శారదా శరన్నవరాత్రి మహోత్సవాలు కనులపండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం శారదాంబ మహేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు కావించి హారతులిచ్చారు. అలాగే మఠం ప్రాంగణంలోని శక్తి గణపతి, చంద్రమౌళీశ్వరస్వామి, శంకర భగవత్పాదులకు విశేష పూజలు నిర్వహించారు. శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాద వితరణ కావించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం అద్వైతసిద్ధి రత్నాకర్త శాస్త్రనిధి బ్రహ్మశ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యం 'దేవీ భాగవతం'పై ప్రవచనాలు ఇచ్చారు. అలాగే డాక్టర్ కె. శేషులత బృందంచే నిర్వహించిన కర్ణాటక కచేరీ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది.

నేడు కౌమారి అలంకరణ ..

జగద్గురు శంకరాచార్య దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వరులు శ్రీభారతీ తీర్థ మహాస్వామి సన్నిధానం, శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి సన్నిధానం అనుగ్రహ ఆశీర్వాదాలతో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవాల్లో మూడో రోజైన శనివారం(నేడు) శారదాంబ 'కౌమారి'అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని శంకరమఠం నల్లకుంట శాఖ హెడ్ కె. కృష్ణారావు తెలిపారు.

న్యూరామాలయంలో శ్రీ మహాలక్ష్మిగా..

న్యూనల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి అమ్మవారు శ్రీమహాలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఉపనిషత్ పూర్వక అభిషేకం కావించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో అర్చక స్వాముల మంత్రోచ్చరణల నడుమ చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా నవదాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరికాయలు హోమంలో వేసి ఆవు నెయ్యితో పూర్ణాహుతి కావించారు. అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ జరిగింది. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం (నేడు) శ్రీవైష్ణవి అలంకరణ ఉంటుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె. జయంతి తెలిపారు.


మహంకాళి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలో కార్పొరేటర్ బి.పద్మా వెంకట్‌రెడ్డి

అంబర్‌పేట మహంకాళి ఆలయాల్లో..

అంబర్‌పేట: శరన్నవరాత్రి వేడుకలు కన్నులపండువగా జరుగుతున్నాయి. శుక్రవారం నియోజకవర్గంలోని ఆయా ఆలయాల్లో వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనమిచ్చారు. అంబర్‌పేట మహంకాళి ఆలయాల్లో అమ్మవారు గాయిత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమర్చనలు, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లో ఉన్న మైసమ్మ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే బతుకమ్మ కుంటలో మైసమ్మ ఆలయంలో అమ్మవారు గాయిత్రిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో

చిక్కడపల్లి: వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో భువనేశ్వరిదేవి శుక్రవారం మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా ఆలయ కల్యాణ మండపంలో కలశస్థాపన, అఖండ దీపారాధన, అభిషేకం, కుంకుమార్చనలు, చండీహోమం, సహస్రనామార్చన నిర్వహించారు. అదే విధంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి దేవాలయంలోని అమ్మవారి మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. మహిళా భక్త బృందం లలితా సహస్రనామ పారాయణం చేసింది. టీఆర్టీలో శ్రీగజానంద్ భక్త సమాజ్ అధ్యక్షుడు విశ్వనాథ్, సత్యం ఆధ్వర్యంలో జరిగిన పూజలో జర్నలిస్ట్ హరిప్రసాద్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగం రవి, వీహెచ్‌పీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి పగుడాకుల బాలస్వామి, బీజేపీ నాయకులు పాల శ్రీనివాస్, బంటి, ఉల్లాష్, విరాట్, జాట్ రాష్ట్ర కోశాధికారి అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.


అంబర్‌పేట మహంకాళి ఆలయంలో జరిగిన శరన్నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన అమ్మవారి పూజలో ఈవో ఎం.దేవనాథం, అర్చకులు బుగ్గ లక్ష్మీపతిశర్మ


టీఆర్టీలో శ్రీగజానంద్ భక్త సమాజ్ అమ్మవారి పూజలో అధ్యక్షుడు విశ్వనాథ్, సత్యం, హరిప్రసాద్, గంగం రవి, బాలస్వామి, పాల శ్రీనివాస్, అఖిలేష్, బంటి


లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ ఆలయంలో చైర్మన్ గౌతంకుమార్ పటేల్ పూజలు


చిక్కడపల్లి నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ అమ్మవారి మండపంలో భక్తులు


రాంనగర్ డివిజన్ జెమిని కాలనీ పోచమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని దర్శించుకున్న వి.శ్రీనివాస్‌రెడ్డి


న్యూరామాలయంలో చండీహోమం

నేడు బతుకమ్మ అలంకరణ, పాటల పోటీలు

కాచిగూడ: మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డు, తెలంగాణ మున్నూరుకాపు మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో బతుకమ్మ పాటలు, దుర్గామాత, బతుకమ్మ అలంకరణ, పండుగ గొప్పతనంపై ప్రసంగ పోటీలు నిర్వహించనున్నారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్ మ్యాడం అంజయ్యహాల్‌లో ఈనెల 5వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఈ పోటీలు ఉంటాయని మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చామకూర సుజాత, ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ నందిగామ అన్నపూర్ణ తెలిపారు. మున్నూరుకాపులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

రేపు ఆప్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

కవాడిగూడ: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ వేడుకలను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6న ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆప్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు హేమా జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునాగౌడ్ వెల్లడించారు. శుక్రవారం లిబర్టీలోని ఆప్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... 5వ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా 6వ తేదీ సాయంత్రం 4గంటలకు నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజాలో వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్స్ వింగ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మి, నేతలు ఫర్హాత్ ఉన్నీసా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రేపు మున్నూరుకాపు భవన్‌లో 'బతుకమ్మ'

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన బతుకమ్మ సంబురాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో ఆదివారం సాయంత్రం 5గంటలకు జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ వేడుకలకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కార్పొరేటర్ కొంతం దీపిక, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ తదితరులు హాజరవుతారని తెలిపారు.

7న పద్మశాలి భవన్‌లో బతుకమ్మ వేడుకలు

కాచిగూడ: అఖిల భారత పద్మశాలి సంఘం, రాష్ట్ర, నగర సంఘాల్లోని మహిళా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మహిళా సంఘం జాతీయ అధ్యక్షురాలు వనం దుశ్యంతల తెలిపారు. నారాయణగూడలోని పద్మశాలి భవన్‌లో సాయంత్రం 4గంటలకు పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పనులు ప్రారంభించడంలో నిర్లక్ష్యం

కాచిగూడ: బాలప్పబాడ బస్తీలో 6 నెలల క్రితమే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినా ఇప్పటి వరకు పనులను ప్రారంభించలేదని కార్పొరేటర్ కన్నె ఉమా అన్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. రోడ్డు మొత్తం తవ్వి వదిలేయడంతో కురుస్తున్న వర్షాలతో బస్తీ మొత్తం బురదమయంగా మారుతోందన్నారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసి ఈ సమస్యను వివరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శేర్‌సాగర్, అరవింద్, మల్లికార్జున్, సంతోష్, రాహుల్, బాబన్న, పంచ్ తదితరులు పాల్గొన్నారు.

డీడీలో పట్టుబడిన 9మందికి జైలు

కాచిగూడ: డ్రంక్ అండ్ డ్రైవ్ (డీడీ)లో పట్టుబడిన 9 మందికి కోర్టు జైలు శిక్ష విధించిందని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనుమల శ్రీనివాస్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడిన ముగ్గురికి 2 రోజుల జైలు శిక్ష, రెండోసారి పట్టుబడిన 6 మందికి 4 రోజుల జైలు శిక్ష విధించిందని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు.

తనూషకు కరాటేలో స్వర్ణ పతకం

కాచిగూడ: ఎల్బీ స్టేడియంలో ఇటీవల జరిగిన హైదరాబాద్ జిల్లా అండర్-19 జూనియర్ కాలేజ్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో 37 కేజీల విభాగంలో కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన తనూష స్వర్ణపతకం గెలుచుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం కాచిగూడలోని కళాశాలలో తనూషను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.చిరంజీవి అభినందించారు. నల్గొండలో జరగనున్న రాష్ట్ర స్థాయి జూనియర్ కళాశాల కరాటే పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ జిల్లా జట్టుకు తనూష ఎంపికయ్యింది. రాష్ట్రస్థాయి పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో పతకాన్ని సాధించాలని ప్రిన్సిపల్ సూచించారు. కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ వి.ప్రసాద్‌రావు, రజిని, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థిని తనూషను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ డా.చిరంజీవి

సామాజిక సేవలో భాగస్వాములు కావాలి


మహిళలకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్, కార్పొరేటర్ రచనశ్రీ



సుందరయ్యవిజ్ఞానకేంద్రం: సామాజిక సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని శ్రీరాంనగర్ బస్తీలో రూపుల వసంత, దయానంద్ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకొచ్చి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అంతేకాకుండా పేదల బస్తీలలో పర్యటించి కడుపేదరికంలో ఉన్న వారిని గుర్తించి వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు రూపుల వివేక్, తెలంగాణ హాస్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, వి.నాగభూషణం, బీఆర్‌ఎస్ నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనని ఫౌండేషన్, భారత్ కేర్ సేవలు అభినందనీయం

కవాడిగూడ: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి జనని ఫౌండేషన్, భారత్‌కేర్ చేస్తున్న కృషి అభినందనీయమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. జననీ ఫౌండేషన్, భారత్‌కేర్ సంయుక్త ఆధ్వర్యంలో బండమైసమ్మ నగర్ కమ్యూనిటీ హాల్‌లో వివిధ రంగాలలో శిక్షణ పొందిన మహిళలకు శుక్రవారం సర్టిఫికెట్లను ఆయన ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్, బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ముఠా జైసింహా, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, జననీ ఫౌండేషన్ సభ్యులు సి. శంకర్, ముత్యం, నమిత, భారత్ కేర్ సభ్యులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఆజామాబాద్ డివిజన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం పలు ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ విజయభాస్కర్ తెలిపారు. ◆ శంకర్‌మఠ్ ఫీడర పరిధిలో పద్మాకాలనీ, నల్లకుంట, మాతృశ్రీ స్కూల్ 10 నుంచి 11.30గంటల వరకు..

◆ తులసీనగర్ ఫీడర్ పరిధిలోని గోల్నాక, చేనేంబర్ మెయిన్‌రోడ్ 11.30నుంచి ఒంటిగంట వరకు.. ◆ ఫీవర్ ఆస్పత్రి, శాస్త్రీనగర్ ఫీడర్ల పరిధిలోని అంజయ్య క్వార్టర్స్, తెలంగాణ యువతీ మండలి, బర్కత్‌పుర, పెట్రోల్ బంక్, రాంనగర్, మోహన్‌నగర్, జెమిని కాలనీ, సెయింట్‌పాయిస్ స్కూల్ 12గంటల నుంచి 12.30 వరకు..

◆ అడిక్‌మెట్ ఫీడర్ పరిధిలోని లలితానగర్, పోస్టాఫీసు, గణేష్‌నగర్, 1.30నుంచి 3.30వరకు..


◆ బాలాజీనగర్ ఫీడర్ పరిధిలోని జమిస్తాన్‌పూర్, అంబర్‌నగర్ తదితర ప్రాంతాలలో 3గంటల నుంచి 4.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

దశలవారీగా డ్రైనేజీ పైపులైన్ వ్యవస్థ ఆధునీకరణ

అంబర్‌పేట: ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు శాశ్వత ప్రాతిపదికన పెద్ద ఎత్తున్న అభివృద్ధి పనలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకేటష్ తెలిపారు. శుక్రవారం గోల్నాక డివిజన్ తిరుమలనగర్‌లో రూ.7లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పైపులైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో కాలం చెల్లిన పైపులైన్ వ్యవస్థను దశలవారీగా తొలగించి కొత్త పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజావసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు,స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


తిరుమలనగర్‌లో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ లావణ్య

'స్వచ్ఛందంగా సభ్యత్వం తీసుకుంటున్నారు'


బీజేపీ సభ్యత్వం తీసుకున్న వారితో మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్

కాచిగూడ: బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కాచిగూడ డివిజన్‌లో మంచి స్పందన లభించింది. కాచిగూడలో స్వచ్ఛందగా ప్రజలు ముందుకొచ్చి బీజేపీ సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని పార్టీ నేత మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్ తెలిపారు. భారత ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, శ్రీనివాస్ సాగర్, సునీల్ భాయ్, సుభాష్‌పటేల్, శ్రీనివాస్, సూరి, అనిల్ ఝా తదితరులు పాల్గొన్నారు.

అలయ్.. బలయ్ సన్నాహక సమావేశం

ముషీరాబాద్: అలయ్.. బలయ్ కమిటీ సమావేశం శుక్రవారం రాంనగర్‌లోని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో బండారు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకులు వెంకటరమణి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్, టి.రాజశేఖర్‌రెడ్డి, ఎస్.సురేందర్‌రెడ్డి, ఎస్.ప్రకాష్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రమేష్‌రామ్, ఆర్.శేషసాయి, అప్పారావు, బద్రినారాయణ పాల్గొన్నారు. అక్టోబర్ 17వ తేదీన జరిగే అలయ్.. బలయ్ కార్యక్రమానికి ఆహ్వానితులకు ఆహ్వానాలు అందించే దానిపై సమావేశంలో చర్చించారు.

న్యూరామాలయ నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటు

నల్లకుంట: న్యూ నల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతి (న్యూరామాలయం) దేవాలయం నూతన ధర్మకర్తల మండలిని నియమిస్తూ ఇటీవల దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయంలో నిర్వహిస్తున్న జ్ఞాన సరస్వతి దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి నూతన చైర్మన్ జమలాపురం గోపాల్‌రావు, ఇతర సభ్యులతో కలిపి మాట్లాడుతూ.. భక్తుల సహకారంతో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా భక్తుల తాకిడికి అనుగుణంగా ఆలయ ఈవోతో చర్చించి అవసరమైన తాగునీటి వసతి, దూపదీప నైవేద్యాలకు అవసరమైన పూజ సామగ్రి సమకూర్చడం, ప్రసాదాల తయారీ లాంటి అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సలహాలు, సూచనలు తీసుకుంటామని చెప్పారు. ఆలయ అభివృద్ధితో పాటు ఏవైనా సమస్యలు ఉంటే ఆలయ ఈవోతో మాట్లాడి తద్వారా దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని వివరించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ధర్మకర్తలు ఎస్.వెంకటేశ్వర రావు, మధుకుమార్, వై.మురళీ మధుసూదన్, మురళీకృష్ణ, మంజుల పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న దేవాలయం ధర్మకర్తల నూతన కమిటీ సభ్యులు

మానసిక ఆందోళనతోనే అనారోగ్యం

చిక్కడపల్లి: మానసిక ఆందోళన అనారోగ్యానికి దారి తీస్తుందని ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డాక్టర్ హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. అశోక్‌నగర్‌లోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్‌లో మహిళాలు.. మానసిక ఆనారోగ్యం అనే అంశంపై శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మాకమలాకర్ మాట్లాడుతూ ప్రతి ముగ్గురిలో ఒకరు మానసిక సమస్యతో బాధపడుతున్నారని అన్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఆలోచనలను అదుపులో ఉంచుకోవచ్చన్నారు. ప్రొగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ , నవ భారత్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేటి నుంచి 10వ తేదీ వరకు మానసిక ఆరోగ్య వారోత్సవాలను నిర్వహిస్తున్నమన్నారు.



ముమ్మరంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే

చాదర్‌ఘాట్: వాహెద్‌నగర్‌లో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే శుక్రవారం ప్రారంభించినట్లు సర్కిల్-6 డీసీ జయంత్ తెలిపారు. రిపోర్టును ఈనెల 8 లోగా పూర్తి చేసి ప్రభుత్వానికి అందిస్తామని పేర్కొన్నారు. ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎంసీలు, డీపీఓలు, తదితరులు ఇంటింటికి తిరుగుతూ కుటుంబాల సభ్యుల వివరాలు సేకరించాలన్నారు. ఒక్కో టీమ్ ప్రతిరోజు కనీసం 40 ఇళ్లను సర్వే చేయాలని సూచించారు. పుట్టిన, మరణించిన వారి వివరాలు, కొత్త ఫ్యామిలీ, మైగ్రేషన్, పర్మినెంట్‌గా విదేశాలకు వెళ్లిన వారి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్‌తో కుటుంబాన్ని యూనిట్‌గా గుర్తించి ఐడీ కార్డు ఇస్తారని తెలిపారు.

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

చిక్కడపల్లి: గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లిలోని భారత టెలికాం శాఖ ప్రాంతీయ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా ఆ శాఖ రాష్ట్ర కంట్రోలర్ అనితామహదాస్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధికారులు సీఎం సంపర్, ప్రతిమ కుందేలు, కిరణ్‌కుమార్‌రెడ్డి, మను రామవత్, బి.బిక్కోజీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

